## వ్యాసరచన పోటీలలో బంగారు పతకాలు సాధించిన గోల్డెన్ బెల్స్ విద్యార్థులు

**- విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ ఫాదర్ జిన్స్, ఫాదర్ జాన్ పీటర్**

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త




బంగారు,వెండి పథకాలు సాధించిన విద్యార్థులు

టాటా కంపెనీ నిర్వహించిన వ్యాసరచన పోటీలలో కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన గోల్డెన్ బెల్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి బంగారు వెండి కాంస్య పథకాలను సొంతం తీసుకున్నారు. ఇటీవ లస్వీయ ఆధారిత భారతదేశాన్ని నిర్మించడానికి నేను చేసే ఐదు పనులు (ఫైన్ థింగ్స్ ఐ విల్ డూ టు బిల్డ్ ఏ సెల్ఫ్ రిలియెంట్ ఇండియా) అనే అంశంపై టాటా కంపెనీ నిర్వహించిన సీనియర్, జూనియర్ విభాగాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించింది. ఈ వ్యాసరచన పోటీలలో పట్టణానికి చెందిన గోల్డెన్ బెల్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచారు. బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించారు. అలాగే అనంతపురం జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపికయ్యారు. వ్యాసరచన పోటీలలో సీనియర్స్ లో ప్రథమ బహుమతిగా బంగారుపతకాన్ని పదవ తరగతి గౌతమ్ రాజు, ద్వితీయ బహుమతిగా వెండి పతకాన్ని 9వ తరగతి అర్షియా రోషిని, తృతీయ బహుమతిగా కాంస్య పతకాన్ని 9వ తరగతి కాషీఫా సాధించారు. జూనియర్స్ లో ఎనిమిదవ తరగతి చదువుతున్న సనశ్రీ,భవ్య, కృష్ణ మనోహర్ లు కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచి పథకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జీన్స్, జాన్ పీటర్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి సర్టిఫికెట్స్, మెడల్స్ ను బహుకరించారు. ఈ అభినందన కార్యక్రమంలో కార్యక్రమంలో టాటా కంపెనీ ప్రతినిధులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనంత జిల్లా టిడీపీ అధ్యక్షుడు రేసులో రామ్మోహన్ చౌదరి?

కంబదూరు, సెప్టెంబర్ 15, ప్రభాత వార్త


కరణం రామ్మోహన్ చౌదరి

కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండలం తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక నేతగా పనిచేస్తున్న టిడీపీ సీనియర్ నాయకులు కరణం రామ్మోహన్ చౌదరి అనంతపురం జిల్లా టిడీపీ జిల్లా అధ్యక్షుడు రేసులో ఉన్నట్లు వార్తలొస్తున్నాయి. ఇప్పటికే ఆయన జిల్లా అధ్యక్షుడు పదవి ఇవ్వాలని అధిష్టానాన్ని కోరినట్లు సమాచారం. రామ్మోహన్ చౌదరి గత 20 సంవత్సరాల నుంచి తెలుగుదేశం పార్టీలో సింగిల్ విండో అధ్యక్షుడిగా, జడ్పిటీసీ, టిడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వంటి కీలక పదవుల్లో పనిచేస్తూ, పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఈయన ప్రజాదరణ కలిగిన రాజకీయ నేతగా కూడ గుర్తింపు పొందారు. జిల్లా అధ్యక్ష పదవికి కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే కుమారుడు మారుతి చౌదరి, డి ఎన్ మూర్తి తో సహా జిల్లాలో పలువురు టిడిపి సీనియర్ నాయకులు టీడీపీ అధిష్టానాన్ని కోరినట్లు తెలుస్తోంది. అయితే టిపీపీ అధిష్టానం ఎవరిని ఎంపిక చేస్తుందో వేచిచూడాలి.

## గర్భవతులకు పౌష్టికాహారం పంపిణీ

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 15 ప్రభాతవార్త


గర్భవతులకు పౌష్టికాహారం అందజేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండలంలోని కోనాపురం గ్రామం లో రెండు అంగన్వాడి సెంటర్ ల యందు పిల్లలు తల్లులు ఆరోగ్యంగా దృఢంగా ఉండడం కోసం ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సరుకులను సామూహిక శ్రీవంతాలు గర్భవతులు,బాలింతలకు సర్పంచ్ చేతుల మీద అందజేశారు ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం మీకు పుట్టబోయే పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉండేలా చూడాలని అలాగే వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు,ఆధార్ ప్రాముఖ్యత గురించి తెలియచేయడం జరిగినది అదేవిధంగా ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కాసింబి మహిళా పోలీస్ శ్రీదేవి అంగన్వాడి సిబ్బంది అంజనమ్మ గుణమ్మ పిల్లలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో ఘనంగా ఇంజినీర్స్ డే


ఇంజనీర్స్ డే కార్యక్రమం దృశ్యం

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

బ్రహ్మ సముద్రం మండల కేంద్రంలోనిమండల పరిషత్ కార్యాలయం నందుభారత రత్న కీర్తి శేషులు డాక్టర్ మోక్షం గుండం విశ్వేశ్వరయ్య జయంతిని మండల పరిధిలోని ఇంజనీర్లు ఘనంగా నిర్వహించారు. మోక్ష గుండం విశ్వేశ్వరయ్య విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈసందర్భంగా పంచాయతీ రాజ్ జేఈ జయకృష ప్రసంగిస్తూ భారత దేశం నకు ఎనలేని కృషిచేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని ఎన్నో ప్రాజెక్టులకు తన అమూల్యమయిన సేవలు సేవలు అందించాడని అందులో కర్ణాటక రాష్ట్ర లోనికృష్ణ సాగర్ డ్యాం ఉదాహరణనీ తెలియ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపిపి కంభం చంద్రశేఖర్ రెడ్డి పి.అర్ జె ఈ విజయ కృష్ణ సచివాలయం ఇంజనీర్లు యన్ ఆర్ ఈ జి ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్న తహశీల్దార్ ఓబులేష్

కుందుర్పి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

కుందుర్పి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం తహశీల్దార్ ఓబులేష్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు నూతన రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం నూతన స్మార్ట్ కార్డులను మంజూరు చేసిందన్నారు. అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించిన రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ తిప్పేస్వామి, సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ రాజశేఖర్ , రెవెన్యూ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాలలో స్మార్ట్ రేషన్‌కార్డ్‌ల పంపిణీ


రేషన్ దుకాణాలలో స్మార్ట్ కార్డ్ పంపిణీ చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ దుకాణాలను నిర్వహణలో పలు మార్పులు తీసుకువచ్చి బోగస్ కార్డు లేకుండా నిజాయితీగా లబ్ధిదారు లందరికీ ప్రభుత్వ నిత్యావసర సరుకులు అందించాలని రేషన్ స్మార్ట్ కార్డులను రూపొందించింది. ఈ స్మార్ట్ రేషన్ కార్డులను పట్టణంలోని ప్రభుత్వ చౌక ధాన్యపు డిపోలలో ఆయా వార్డులలోని సచివాలయ అధికారులు టిడిపి జనసేన బిజెపి ప్రతినిధుల సమక్షంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్డిఓ వసంత బాబు మాట్లాడుతూ క్యూ ఆర్ కోడ్ ఉన్న రేషన్ కార్డులు ద్వారా నిజమైన లబ్ధిదారులకు సక్రమంగా రేషన్ పంపిణీ అందుతుందని ఈ సౌకర్యాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ భాస్కర్ సచివాలయ ఉద్యోగులు కూటమి ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ


స్మార్ట్ కార్డు పంపిణీ చేస్తున్న రెవెన్యూ అధికారులు

కనేకల్లు సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

కనేకల్ మండల కేంద్రం లో షాప్ నెంబరు 42 నందు రైస్ కార్డులకు సంబంధించి లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ కార్డులు సోమవారం పంపిణీ చేయు చేశారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ బ్రహ్మయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు నిత్యవసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని అలా చేయని యెడల ఫిర్యాదు చేయాలని లబ్ధిదారులకు సూచించారు. స్మార్ట్ కార్డులు పంపిణీ తో నూతన ఒరువడలతో రేషన్ పంపిణీ వ్యవస్థలో ఈ ప్రభుత్వం తీసుకొస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ విశ్వనాథ్ ఆర్ ఐ సందీప్ వీఆర్వో లు పవన్ కుమార్, రుద్రప్ప, అంజలీ, తెదేపా మండల కన్వీనర్ లాలెప్ప సొసైటీ అధ్యక్షుడు రైస్ మిల్ చంద్ర చెరువు అధ్యక్షుడు బి.టి. రమేష్ మార్కెట్ యార్డు డైరెక్టర్ చాంద్ బాషా టౌన్ అధ్యక్షులు అనిల్ చౌదరి ముజ్జు, తిప్పేస్వామి నాగరాజు సీనియర్ నాయకులు నాగభూషణం డీలర్, కార్డుదారులు పాల్గొన్నారు.

## స్మార్ట్ బియ్యం కార్డులతో నిత్యావసర సరుకులు


స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

డి.హిరెహాళ్ సెప్టెంబరు 15 ప్రభాతవార్త

అర్హులైన లబ్ధిదారులు స్మార్ట్ బియ్యం కార్డుల ద్వారా చౌక ధాన్యం దుకాణాల్లో ప్రభుత్వం సరఫరా చేసే నిత్యవసర సరుకులను పొందాలని తహసిల్దార్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సోమవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలో తహసిల్దార్ తెదేపా మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్ళి రాజు, రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంతరెడ్డి, తెదేపా శ్రేణులతో కలిసి స్మార్ట్ బియ్యం కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన లబ్ధిదారులకు సూచనలు చేస్తూ వచ్చే నెల నుండి ఈ స్మార్ట్ బియ్యం కార్డుల ద్వారా మీ పరిధిలోని చౌక ధాన్యం దుకాణాల్లో నిత్యవసర సరుకులు తీసుకోవాలని తాసిల్దార్ లబ్ధిదారుల కు సూచించారు. మండలంలో 34 చౌక ధాన్యం దుకాణాలు ఉన్నాయని మొదటి విడతలు 14,323 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను మంజూరు చేసిందని మండల పరిధిలోని అన్ని చౌక ధాన్యం దుకాణాల డీలర్లకు అందజేయడం జరిగిందని డీలర్లు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసేలా ఆదేశాలు జారీ చేసినట్టు తహసిల్దార్ తెలిపారు. రెవెన్యూ కార్యాలయంలో మండలములోని అన్ని చౌక ధాన్యపు డిపో డీలర్ల కు సమావేశం నిర్వహించి స్మార్ట్ కార్డుల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేసే విధానం తెలియపరచామని మొదటి కార్డులు అందని లబ్ధిదారులకు రెండవ విడుదల పంపిణీ చేయనన్నట్లు తాసిల్దార్ చెప్పారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ స్థానిక తెదేపా నాయకుతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు అంగడి రాజశేఖర్, మా కాశి వెంకటేశులు, శ్రీరాములు, గుండ్లపల్లి వెంకటేశులు, కనిగిరి వన్నూరుస్వామి, గంట వెంకటేశులు, బోయపాటి రాజు, డీలర్ శ్రీనివాసులు, దేవా, సెట్టు విజయ్ కుమార్, సిద్ధ, నింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



సురక్ష వాహనం ద్వారా నేరాలు తిలకిస్తున్న విద్యార్థులు

డి. హిరెహాళ్ సెప్టెంబరు 15 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురం నుండి వచ్చిన సురక్ష వాహనం ద్వారా వివిధ రకాల నేరాలు, సైబర్ నేరాల పై చిత్ర ప్రదర్శన ద్వారా ఎస్ ఐ గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరిగింది. సోమవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత, కేజీబీవీ, బీసీ హాస్టల్ విద్యార్థులకు సురక్ష వాహనం ద్వారా సైబర్ నేరాలపై చిత్రాలను ప్రదర్శించి విద్యార్థులకు చైతన్యం కల్పించారు. సురక్ష వాహనంలో ఎల్ ఈ డి డిస్ప్లే ఏర్పాటుచేసిన బొలేరో వాహనాన్ని మండల పరిధిలోని ఆయా గ్రామాలు, పాఠశాలలకు తీసికెళ్లి నేరాలపై ప్రొజెక్టర్ ద్వారా సైబర్ నేరాలపై వీడియోలు చూపిస్తూ ప్రజలు, విద్యార్థులను అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఈ డి ఏర్పాటు ద్వారా గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టు, పార్ట్ టైం జాబ్ ఫ్రాడ్స్, ఫేక్ ఫైల్ ఫ్రాడ్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్, రోడ్డు ప్రమాదాలు నియంత్రణ, హెల్మెట్, సీట్ బెల్టు ధరించడం, తదితర రోడ్డు భద్రతా నియమాలు పాటించాల్సిన విధానం, గంజాయి, మాదక ద్రవ్యాలు, అనర్థాలపై అవగాహన కల్పించారు.

## శివారు కాలనీలపై అధికారుల నిర్లక్ష్యం వీడాలి

**- సిసి రోడ్లు వేయాలంటూ మున్సిపల్ కార్యాలయం ముట్టడి**



అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మీదేవికి వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గుంతకల్లు, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

పట్టణ శివారు కాలనీలపై మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం విడాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ అన్నారు. సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రామిరెడ్డి, బాబు జగ్జీవన్‌రాం కాలనీలతో పాటు పలు శివారు కాలనీలు కనీసం మౌళిక వసతులకు నోచుకోవడం లేదన్నారు. సిసి రోడ్లు లేకపోవడంతో చిన్నపాటి వర్షాలకే రోడ్లు గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. పారిశుద్ధ్యం కూడా అస్తవ్యస్తంగా తయారై ప్రజలు రోగాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. 40 లక్షల విలువ చేసే మోటార్లు చోరీకి గురైనా అధికారులు పట్టించుకోలేదన్నారు. మున్సిపల్ కమీషనర్ నయీమ్ అహమ్మద్ ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. కమీషనర్ వ్యవహార తీరుతో కార్యాలయం భ్రష్టు పట్టిందన్నారు. ఇప్పటికైనా కమీషనర్ సమస్యలపై దృష్టి సారించి శివారు కాలనీల్లో సిసి రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మీదేవికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్, సత్తార్, రామాంజనేయులు, ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ కమిటీ కార్యదర్శి ఆశాబి, పట్టణ కార్యదర్శి మాబూని, ఐఎఫ్‌టియు కమిటీ సభ్యులు రామదాసు, నారాయణ, బాషా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి



విశ్వేశ్వరయ్యకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం భారతరత్న, ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నీటిపారుదల వ్యవస్థలో ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్వర్ణాంబ, కుల్లాయిబాబు, రామ్మోహన్, షెక్షావలి, వెంకటేష్, లక్ష్మినారాయణరెడ్డి, హసన్ అహమ్మద్, దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.


## ట్రాన్స్‌కో ఈఈ కార్యాలయం ఎదుట నిరసన


విద్యుత్ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

తమ న్యాయ సమ్మతమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. 1999 నుండి 2004 మధ్య చేరిన ఉద్యోగులకు పాత పెన్షన్ అమలు చేయాలని, నగదు రహిత వైద్య సేవలు అందించాలని, జెఎల్‌ఎం, గ్రేటు ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులుగా పరిగణించాలని, డిఎలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నాగేంద్రప్రసాద్, కార్యదర్శి షాషావలి, కుమార్, రఫీ, సాయి, ప్రకాష్, వెంకటేష్, సూర్యనారాయణ, ఆంజనేయులు, కృష్ణప్రసాద్, హరిలాల్, హాజీబాష, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ సెలూన్ల తొలగింపుకై ఉద్యమ కార్యాచరణ


రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న దేవేంద్రప్ప

గుంతకల్లు, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

పట్టణంలో ఏర్పాటు చేసిన కార్పొరేట్ సెలూన్ల తొలగింపుకై ఉద్యమ కార్యాచరణ ప్రకటించారు. సోమవారం స్థానిక గంగానగర్ కాలనీలోని రజక సంఘం ఫంక్షన్ హాల్‌లో క్షవర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు బెలగంటి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ ఈ నెల 17 నుండి 22 వరకు చేపట్టనున్న నిరసన కార్యక్రమాలకు ప్రజా సంఘాలు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించాయని తెలిపారు. అప్పటిలోగా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి కార్పొరేట్ సెలూన్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో క్షవర వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ బి.శ్రీనివాసులు, రజక సంఘం రాష్ట్ర నాయకులు దేవేంద్రప్ప, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు కేవల్ స్వామిదాస్ మాదిగ, కాటికాపర్ల సంఘం రాష్ట్ర నాయకులు జగ్గలి రమేష్, సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై.శ్రీనివాసులు, వాల్మీకి సంఘం పట్టణ అధ్యక్షులు ఎల్లప్ప, సిఐటియు, డివైఎఫ్ఐ నాయకులు సాకే నాగరాజు, సురేంద్రబాబు, తిమ్మప్ప, నాయకులు బ్రహ్మ, బాలకృష్ణ, అజయ్, వాసు, అంజి, బాల, తదితరులు పాల్గొన్నారు.

## ఏడుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

గుత్తి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని చెట్నేపల్లి శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న చిరంజీవి, హమీద్‌తో పాటు మరో ఐదు మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 10,300 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు.

## 18న దేవాలయం హుండీ లెక్కింపు


గుంతకల్లు, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

ఈ నెల 18వతేదీన మండలంలోని బుగ్గ సంగమేశ్వరస్వామి దేవాలయం హుండీ లెక్కింపు చేపట్టనున్నట్లు కార్యనిర్వాహక అధికారి క్రిష్ణయ్య సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు ఆలయ కమిటీ,(గ్రామ పెద్దలు, దేవాదాయశాఖ, అనంత గ్రామీణ బ్యాంకు అధికారుల ఆధ్వర్యంలో లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## మద్యం ఎంతైనా దొరుకుతోందిగాని.. యూరియా దొరకడం లేదు..!

**-అధిక ధరలకు విక్రయిస్తూ అనవసర మందులు అంటగడుతున్నారు**

**-మండల తహశీల్దార్ కార్యాలయం ముందు సీపీఎం పార్టీ ధర్నా**



తహశీల్దార్,ఏఓకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఉరవకొండ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్రంలో వీధి వీధిన అన్ని వేళలా మద్యం దొరుకుతోందిగాని రైతులకు మాత్రం యూరియా దొరకడంలేదని సీపీఎం పార్టీ మండిపడింది. "ఉరవకొండ ప్రాంతంలో అధిక ధరకు యూరియా విక్రయాలు..!' అన్న శీర్షిక 'వార్త'లో ప్రత్యేక కథనం వెలువడటంతో వారు స్పందించారు. యూరియా కొరత తీర్చి ఎంఆర్పీ ధరలకే విక్రయాలు జరిగేలా చూడాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ సోమవారం పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక గదిముందు ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి ఎస్.మధుసూదన్, డివిజినల్ కార్యదర్శి ఎ.రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.క్రిష్ణమూర్తి, కౌలు రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు రేణుమాకుపల్లి సురేష్, పెద్దముష్టూరు వెంకటేష్ మాట్లాడుతూ మండలంలోని వేలాది ఎకరాల్లో వరి, మొక్కజొన్న పంటలు సాగు అవుతున్నాయని కొందరు ఫెర్టిలైజర్స్ దుకాణదారులు యూరియా కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలించుకొని సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. యూరియా 50 కేజీల బస్తాకు 200 నుంచి 250 రూపాయలు అధికంగా వసూళు చేసుకోవడమే కాకుండా అవసరంలేని వేలాది రూపాయలు విలువచేసే మందులు, ఎరువులు కొనాలని నిబంధనలు పెడుతున్నారని మండిపడ్డారు. గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలకు ప్రభుత్వం యూరియాను సరఫరా చేసి రైతులకు అవసరమైనంత మేర యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న ఫెర్టిలైజర్స్ వ్యాపారులపై చర్యలు తీసుకోని ఎంఆర్పీ ధరలకే విక్రయాలు జరిపించాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ధర్నా అనంతరం తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఏవో బి.రామకృష్ణుడుకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, అనుబంధ సంఘాల నాయ కులు బి.మురళి, హెచ్.రామాంజినేయులు, వి.వీరాంజినేయులు, ఎం.వెంకటేష్, కె.సిద్దప్ప, బి.సుంకన్న, బి.కుళ్లాయప్ప, ఎం.రామస్వామి, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తు చేసుకున్న 21 రోజుల్లో అర్హత కల్గిన వారికి కొత్త రేషన్ కార్డు

**-స్మార్ట్‌రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో తహశీల్దార్**


లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉరవకొండ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

దరఖాస్తు చేసుకున్న 21 రోజుల్లో అర్హత కల్గిన వారికి కొత్త రేషన్ కార్డు జారీ చేయడం జరుగుతుందని మండల తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా అన్నారు. పట్టణంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంవద్ద సోమవారం రేషన్ కార్డు లబ్దిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించగా ఇంచార్జ్ ఎంపీడీవో శంకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని 23,336 మంది రేషన్ కార్డు లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా జారీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను ఎఫ్‌పీ షాపుల డీలర్లు, లబ్దిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా మాట్లాడుతూ ఈ ఏడాది జూన్ 30 వరకు వచ్చిన దరఖాస్తులను కలిపి లబ్దిదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నామన్నారు. జూలై 1 నుంచి వచ్చిన దరఖాస్తులకు సంబంధించి కొత్త స్మార్ట్ కార్డులను లబ్దిదారులకు తరువాత పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కొత్త రేషన్ కార్డు కావాలంటే గ్రామంలో స్థానికంగా నివాసముండి ఆధార్ కార్డు కలిగి ఉండాలని, 10 ఎకరాలకు మించి భూమి ఉండరాదని, ఏడాదికి 1.20 లక్షలకు మించి ఆదాయం ఉండరాదని, 4 చక్రాల వాహనాలు ఉన్నా, సగటున ఆరు నెలల్లో నెలకు 300 యూనిట్లకు మించి విద్యుత్ వినియోగం జరిగినా రేషన్ కార్డు మంజూరు కాదన్నారు. రేషన్ కార్డు లబ్దిదారులు వరుసగా 3 నెలలు నిత్యవసరాలు పొందకపోతే కార్డు హోల్డ్‌లో పెట్టడం జరుగుతుందని తరువాత సచివాలయం వెళ్లి బయోమెట్రిక్‌వేసి కార్డు యాక్టివ్ అవుతుందన్నారు. ఎఫ్‌పీ షాపు డీలర్లు బాధ్యతగా ఎఫ్‌పీ షాపులను తెరిచి లబ్దిదారులకు రేషన్ పంపిణీ చేయాలని లేనిపక్షంలో చర్యలు తప్పవన్నారు. టీడీపీ నాయకులు మాట్లాడుతూ రేషన్‌కార్డు లబ్దిదారులకు కష్టాలను దూరం చేయాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకొచ్చిందని వివరిస్తూ సీఎం నారా చంద్రబాబునాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రేగటి నాగరాజు, మోపిడి గోవిందు, ప్యారం కేశవానంద, బోదపాటి గోవిందు, వి.సుంకరత్నమ్మ, బి.సి.మారెన్న, యేళ్ళ తిమ్మప్ప, యర్రగుంట్ల వెంకటేష్, ఎం.రామాంజినేయులు, కట్టుబడి ఖలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కౌకుంట్లలో ఉచిత వైద్య శిబిరం



రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్న కౌకుంట్ల గ్రామంలో సోమవారం పెద్ద కౌకుంట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ లక్ష్మిచందన ఆధ్వర్యంలో ఉదయం అసంక్రమిత వ్యాధులు, సీజినల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్య శిబిరంలో వందలాది మందికి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ లక్ష్మి చందన, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వెంకటరమణ మాట్లాడుతూ చిన్న ఆనారోగ్య సమస్య ఉన్నా నిర్లక్ష్యం చేయకుండా పీహెచ్‌సీకు వచ్చి వైద్యం పొందాలన్నారు. సమాజాన్ని మధుమేహం, అధిక రక్తపోటు, స్త్రీలలో రొమ్ము, అండాశయ, గర్భసంచి క్యాన్సర్‌లు పట్టి పీడిస్తున్నాయని, మగ వారిలో నోటి, ఊపిరితిత్తులు, జీర్ణాశయ, చిన్న, పెద్ద ప్రేగు క్యాన్సర్లు పీడిస్తున్నాయని వాటిపట్ల అవగాహన కలిగి ఉంచి తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో యుగంధర్, ఆరోగ్య సహాయకుడు ప్రసాద్‌రావు, ఏఎన్ఎంలు కళావతి, ఈశ్వరమ్మ, మహాదేవమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

08ATP15_08ATP15.qxd 15-09-2025 PM 11:57 Page 1



## సంబరాలు జరుపుకున్న అంగన్‌వాడీలు



సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

**గుడిబండ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. గుడిబండ ప్రాజెక్టు పరిధిలోని అంగనవాడి కార్యకర్తలు కూటమి ప్రభుత్వం ఇటీవల మినీ అంగనవాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా పదోన్నతి కల్పించినందుకు సిఐటియు నాయకులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీదేవి, మడకశిర ప్రాజెక్ట్ యూనియన్ నాయకులు ఉషారాణి,పద్మావతి లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తల కలను నిజం చేసిందన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ అంగన్వాడీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా అంగన్వాడీ సిబ్బంది సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వ నిబద్ధత మరొక్కసారి రుజువైందని ఇంతవరకు కేవలం 7 వేల రూపాయల గౌరవ వేతనం మాత్రమే పొందుతున్న మినీ అంగన్వాడి కార్యకర్తలకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో అదనంగా 4,500 రూపాయలు లబ్ది చేకూరుతుందని తెలిపారు.అలాగే గ్రాట్యుటీ, మట్టి ఖర్చులు ఇతర సదుపాయాలు కూడా కల్పించడం ద్వారా సిబ్బంది భవిష్యత్తు భద్రతకు బలమైన హామీ లభించిందని, మినీ అంగన్వాడీ కార్యకర్తలకు మెయిన్ అంగన్వాడి కార్యకర్తలుగా పదోన్నతి లభించడం అంగనవాడి సిబ్బంది సుదీర్ఘ పోరాటానికి లభించిన ఘన విజయమని అన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మినీ అంగనవాడి సిబ్బంది సీఐటీయూ నాయకులతో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ రహ్మతీయ, సూపర్వైజర్ కమలమ్మ, ఆర్డిటి ఏరియా కోఆర్డినేటర్ మీనాక్షి, అంగనవాడి యూనియన్ నాయకులు మహాదేవమ్మ, నాగమణి,లక్ష్మీదేవి, కల్పన, బీమాబాయి,సుజాత,దేవి రమ్మ నాగరత్నమ్మ తిప్పమ్మ నాగవేణి, అంగనవాడి కార్యకర్తలు మంజుల, జయలక్ష్మి,సిద్ధగంగమ్మ రంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.


## గాలికుంట వ్యాధులు రాకుండా టీకాలు వేయించండి

**రాయదుర్గం రూరల్ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**

రాయదుర్గం మండల పరిధిలోని జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా నెల రోజులపాటు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయు కార్యక్రమం చేపట్టడం జరిగిందని పశువైద్యులు డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వ్యాధి సోకిన పశువుకు తీవ్రమైన జ్వరం, మూతికి మరియు కాళ్ళకి గాయాలు అయి పశువు నీరసించడం జరుగుతుంది. చికిత్స సమయానికి అందించకపోతే పశువు చనిపోయే అవకాశం కూడా ఉంటుంది. ఈ వ్యాధి రాకుండగా పాడి రైతులందరూ తమ పాడిపశువులకు టీకాలు వేయించుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. ఈరోజు మల్కాపురం, 74 ఉడే గోళం మరియు ఆవులదట్ల గ్రామాల నందు ఉన్న సుమారు 252 పశువులకు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమం నేటి నుండి వచ్చే నెల 15 తేదీ వరకు వివిధ గ్రామాల్లో పశువైద్య సిబ్బంది టీంలు లాగ ఏర్పడి పశువులకు టీకాలు వేస్తారు. రేపు టీకాలు వేయు గ్రామంలో ముందు రోజు దండోరా వేయించడం జరుగుతుంది అని చెప్పారు. కావున రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరడమైనది.

## అద్దెలు వసూలు చేసుకుంటున్నారు రోడ్డుపైకి నీళ్లు వదిలేస్తున్నారు

- నడిరోడ్డుపై మురికి నీళ్లు...ఏంటి మాకు ఈ దుస్థితి



ఎంపిడిఒకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**గోరంట్ల, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**



రోడ్డుపై నిలిచిన మురుగునీరు

ఇంటి అద్దెల కోసం నిర్మించుకున్న కమర్షియల్ బిల్డింగ్‌లోని మురికి నీళ్లను రోడ్డుపైకి వదిలేస్తున్నారని వాటి కారణంగా షిరిడిసాయి కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి మురికినీటి కూపంలా మారి దోమల బెడద ఎక్కువై రోగాల బారిన పడుతున్నామని ఆ రోడ్డులో వెళ్లాలంటే కాలు పెట్టలేని పరిస్థితి నెలకొందని వాసన పీల్చుకోలేని స్థితిలో ఉన్నామని ఆ ప్రాంత కాలనీవాసులు సోమవారం స్థానిక ఎంపిడిఒ నరేంద్ర కుమార్‌కు లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా భక్తర్‌వలి, అశోక్‌కుమార్ నాయక్, నరసింహ, హారికృష్ణలతో పాటు ఆ ప్రాంత మహిళలు వారు ఎదుర్కొం టున్న సమస్యలను ఎంపిడిఒ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన గ్రామపంచాయతీ ఈఒ దృష్టికి ఆ సమస్యను తీసుకెళ్లి వెంటనే పరిష్కరించే విధంగా ఆదేశాలు జారీ చేశారు. దీంతో గ్రామపంచాయతీ ఈఒ సుబ్రహ్మణ్యం, సంజయ్ తమ సిబ్బందితో అక్కడికి చేరుకొని మురుగునీటి కట్టడి కోసం తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సాధించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## గోరంట్ల కరాటే స్టూడెంట్స్ కర్నూల్‌లో పతకాల పంట

-11 మంది 22 ఈవెంట్లలో పోటీ...పలు రకాల మెడల్స్ వారి సొంతం



కరాటే పోటీలో పతకాలు సాధించిన విద్యార్థులు

**గోరంట్ల, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**

గోజూరియో కరాటే మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ 12వ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ కర్నూల్‌లో నిర్వహించిన కరాటే పోటీల్లో గోరంట్లకు చెందిన విద్యార్థులు మంచి ప్రతిభ సాధించినట్లు నిర్వాహకులు విక్రమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూల్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ పోటీలకు బైరెడ్డి రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరైనట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో గోరంట్ల నుండి కరాటే మాస్టర్ రాజేష్‌కుమార్ ద్వారా శిక్షణ పొందిన వారిలో 11 మంది 22 ఈవెంట్స్‌లో పాల్గొన్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా కరాటే విభాగంలో తేజేష్‌కుమార్ అండర్-13 కేటగిరీలో గోల్డ్ మెడల్ సాధించగా 12/11/10 కేటగిరీలో శశాంక్, తన్విష్‌కుమార్, గుగన్‌లు సిల్వర్ పతకాలు సాధించగా సాయికార్తీక్, పూర్వజ్‌కుమార్, ఖాద్రిచౌదరి, సూర్యతేజ్, హరికృష్ణ బ్రాంజ్ మెడల్స్, బాలికల విభాగంలో దీపిక, జస్సికారెడ్డి బ్రాంజ్ మెడల్స్ సాధించగా కుమితే విభాగంలో హరికృష్ణ సిల్వర్ మెడల్, శశాంక్, సూర్యతేజ బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్ట్రక్టర్స్ తోరణదీక్ష , విష్ణుప్రియ, వెన్య సొపర్ణికలు టీమ్‌కు సారథ్యం వహించినట్లు తెలిపారు.

## 5 రోజుల పాటు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**గుంతకల్లు, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**



తహశీల్దార్ రమాదేవి

క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులను ఈ నెల 15 నుండి 20 వరకు పంపిణీ చేయనున్నట్లు తహశీల్దార్ రమాదేవి తెలిపారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు, ఆయా వార్డుల డీలర్లు, సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి కార్డులు పంపిణీ చేస్తారన్నారు. మండల వ్యాప్తంగా 47,039 రేషన్ కార్డులు మంజూరైనట్లు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల వల్ల నిర్దిష్ట సమాచారాన్ని తెలుసుకోవచ్చన్నారు. అలాగే ధోనిముక్కల, ఇతర ప్రాంతాల్లో మంజూరు చేసిన ఇళ్ల స్థలాల్లో పక్కాగృహాలు పూర్తి చేయని లబ్ధిదారుల ఇంటి పట్టాలను రద్దు చేస్తామని హెచ్చరించారు. పట్టా పొందిన మూడేళ్లలోపు ఇళ్లను పూర్తి చేసుకోవాలన్నారు. అలా కాకుండా కొంతమంది కేవలం బేస్మెంట్ పూర్తి చేసి వదిలేశారని, అలాంటివాటిని కూడా రద్దు చేస్తామని తెలిపారు. ఇప్పటి దాకా 1632 మందికి నోటీసులు జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ



యూరియాను పంపిణీ చేస్తున్న దృశ్యం

**గుడిబండ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కొంకల్లు, మద్దనకుంట గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలలో రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దాదాపు మండలంలో యూరియా కొరతను అధిగమించేందుకు అధికారులు కృషి చేశారు.అలాగే మండలంలోని జమ్మలబండ,దేవరహట్టి గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలకు త్వరలోనే యూరియా తదితర ఎరువులు వస్తాయని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు అపర్ణ, రంగనాథ్, తెదేపా నాయకులు షబ్బీర్, కొంకల్లురామాంజనేయులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో మేస్త్రి మృతి

**డి.హిరేహాళ్ సెప్టెంబరు 15 ప్రభాతవార్త**



మరణించిన హులుగప్ప

గుండెపోటుకు గురై మేస్త్రి హులుగప్ప(43) మృతి చెందినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి చెప్పారు. ఎస్ఐ అందించిన వివరాల మేరకు సోమవారం డి.హిరేహాళ్ మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన మృతుడు హులుగప్ప మేస్త్రి పని చేస్తూ జీవనం చేసేవాడని, మృతుడికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారని ఎస్సై తెలిపారు. మృతుడు ఆదివారం రాత్రి నుండి ఎద నొప్పితో బాధపడుతుండగా పెద్ద కుమారుడు చికిత్స కోసం హాస్పిటల్ కు వెళ్లాలని సూచించారని ఆయన చెప్పారు. ఈ క్రమంలో దారిలో సత్యమ్మ కట్ట వద్ద కాంట్రాక్టర్ చంద్రప్ప కనిపించడంతో మాట్లాడుతుండగా ఒక్కసారిగా వెనక్కి కింద పడగా, తలకు వెనుక వైపున బలమైన గాయం కావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన చికిత్స కోసం ఆటోలో బళ్ళారి విమ్స్ ఆసుపత్రికి తరలించారని ఎస్సై తెలిపారు. మృతుడిని పరీక్షించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని కుటుంబ సభ్యులు తెలిపారని మృతుడి భార్య లలితమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై చెప్పారు.

## హడావుడిగా ముగిసిన సర్వసభ్య సమావేశం

- గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి పెట్టండి
- అధికారులకు ప్రజాప్రతినిధుల సూచన




సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న తాసిల్దార్

**రొద్దం. సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**

గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశం సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సమావేశానికి మండల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు గైర్హాజరవడం విశేషం సమావేశం మొదలైన గంటకే సమావేశాన్ని ముగించారు సమావేశాన్ని ఉద్దేశించి జెడ్పిటిసి పద్మ అక్కులప్ప మాట్లాడుతూ రొ ద్దంలో మార్కెట్ జరుగుతున్న సమయంలో మహిళలు టాయిలెట్ కి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని తెలియజేయడంతో రొద్దం సహకార సంఘం అధ్యక్షుడు వీరాంజనేయులు తెలియజేస్తూ అతి తక్కువ కాలంలోనే టాయిలెట్లను ప్రారంభిస్తామని తెలియజేశాడు గ్రామాల్లో విష జ్వరాలు ప్రబలుతున్నాయని తాగునీటి సమస్య డ్రైనేజీలు ఎక్కడికి అక్కడ మురుగు నీరు నిలిచిపోవడంతో విష జ్వరాలు ప్రబలుతున్నాయన్నాయని సర్పంచ్ పరమేష్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఎప్పటికప్పుడు పంచాయతీ వర్కర్లు సమన్వయం చేసుకొని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల సహకారంతో శుభ్రపరచాలని ఎంపీడీవో రామకుమార్ ఆదేశించడం జరిగింది పలు గ్రామాల్లో అంగన్వాడి భవనాలు స్మశానానికి వెళ్లే దారి పలు సమస్యలపై తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లగా వీఆర్వోలను పంపించి సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేశాడు ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు మార్కెట్ యార్డ్ చైర్మన్ రామకృష్ణప్ప కలిపి సింగిల్ విండ్ అధ్యక్షుడు రామచంద్ర తదితరులు పాల్గొన్నారు

## బోరు బావుల కేబుల్ వైర్ చోరీ

**బుక్కపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

మండల పరిధిలోని బుచ్చయ్య గారి పల్లి గ్రామానికి చెందిన 8 మంది రైతులకు చెందిన బోరుబావుల కేబుల్ వైర్లు చోరీకి గురైనట్లు బాధిత రైతులు వాపోయారు. బుచ్చయ్య గారి పల్లి గ్రామానికి చెందిన రైతులు బత్తిని తిక్కప్ప, చెడిపోతుల కేశప్ప, నల్ల బాపు గంగాద్రి, ఎరుమంచి గంగులప్ప, పందిపర్తి వీరనారప్ప, లోసారి వెంకట్రాముడు, లోసారి విశాల్, చింతకాయల చెన్నుడు అనే రైతులు కొత్తపల్లి రెవెన్యూ పొలాల్లో తాగుబోని కలిగి ఉన్నారు. పై వ్యక్తులకు చెందిన వ్యవసాయ బోర్ల వద్ద కేబుల్ వైర్లను ఒకే రోజు చోరీ చేసినట్లు వాపోయారు. విషయం తెలిసిన వెంటనే వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారించి న్యాయం చేస్తామని పోలీసులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. అప్పు చేసి పంటలు పెట్టడానికి విద్యుత్ సర్వీసులు ఏర్పాటు చేసుకోగా గుర్తుతెలియని వ్యక్తులు వైర్లు చోరీ చేయడంతో పంటలకు నీళ్లు పెట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు ఆ పోయారు. ఇదిలాగే కొనసాగితే పంటలు నష్టపోవాల్సి వస్తుందని పోలీసులు తగిన చర్యలు తీసుకొని దొంగల ఆటలు కట్టించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## దేశాభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకం

-ఇంజనీర్లను ఘనంగా సన్మానించిన లయన్స్‌క్లబ్



ఇంజనీర్లను సన్మానించిన ఉరవకొండ లయన్స్‌క్లబ్ ప్రతినిధుల దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**

దేశాభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకమని వారి తెలివితేటలు అపారమైన అనుభవంతో దేశాన్ని నిర్మిస్తున్నారని లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి.లక్ష్మినారాయణ, కార్యదర్శి కె.వేదమూర్తి, కోశాధికారి డాక్టర్ హర్షవర్ధన్ అన్నారు. ఉరవకొండ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఇంజనీర్స్‌డే ఘనంగా జరిగింది. పట్టణంలోని క్లబ్ యోగ, స్టడీ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు ఉరవకొండ పంచాయతీరాజ్‌శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహమ్మద్ రసూల్, ఏఈఈ రవీంద్ర, విద్యుత్‌శాఖ మండల ఏఈఈ గురుమూర్తి, ఇరిగేషన్ విశ్రాంత డీఈఈ రవికుమార్, హెచ్‌ఎల్‌సీ ఏఈఈ షర్ఫుద్దీన్‌ను శాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఇంజనీరింగ్ వృత్తికే వన్నె తెచ్చిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్నే దేశంలో ఇంజనీర్స్‌డే జరుపుకొంటూ ఆయన్ను గౌరవిస్తున్నామన్నారు. ఆయన 1861 సెప్టెంబర్ 15న కర్నాటక రాష్ట్రం చిక్కబళ్లాపూర్‌వద్ద ముద్దేనహళ్లి గ్రామంలో జన్మించారని మైసూరు రాజ్యంలో దివాను, ఇంజనీరుగా పనిచేశారన్నారు. దేశ వ్యాప్తంగా ఎన్నో అద్భుతమైన ప్రాజెక్టులకు రూపకర్తఅయిన విశ్వేశ్వరయ్యకు 1955లో భారత దేశపు అత్యున్నత పురస్కారం భారతరత్నను ప్రధానం చేశారన్నారు. ఆయన్ను స్ఫూర్తిగా చేసుకొని నేటితరం ఇంజనీర్లు రాణిస్తూ దేశానికి గర్వకారణంగా నిలవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఛైర్మెన్ టి.గణేష్‌బాబు, సభ్యులు యేళ్ళ ప్రభాకర్‌నాయుడు, ఎం.సి.నాగభూషణం, రెడ్డిమాసి సత్యనారాయణ, పి.జి.ఎస్.నూర్‌మహమ్మద్, ఎం.విశ్వనాథ్, జి.కె.శ్రీధర్, సి.నాగేశ్వరరావు, వేల్పుల చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

మరో యువకునికి తీవ్ర గాయాలు



ప్రమాదంలో మృతి చెందిన అజయ్, అజయ్ ( ఫైల్ ఫొటో ), గాయపడిన జగన్

**ఉరవకొండ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**

ఉరవకొండ మండల పరిధిలోని చిన్న ముష్టూరు గ్రామంవద్ద నామాల కట్ట సమీపంలో అనంతపురం బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారులు సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మూలగిరిపల్లి గ్రామానికి చెందిన హరిజన అజయ్ (19) అనే యువకుడు దుర్మరణం పాలయ్యాడు. ఈ ప్రమాదంలో మరొక యువకుడు జగన్ తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు, మృతుని కుటుంబ సభ్యుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే.. మూలగిరిపల్లి గ్రామానికి చెందిన అజయ్, జగన్ ఇద్దరు మిత్రులని వారు రాత్రి పని నిమిత్తం తమ ద్విచక్ర వాహనంలో ఉరవకొండకు వస్తుండగా గుర్తు తెలియని లారీ బలంగా ఢీకొని ఆపకుండా వెళ్లిపోయింది. దీంతో తీవ్ర గాయాలై అజయ్ అక్కడికక్కడే మృతిచెందగా అతని వెంట వస్తున్న జగన్ తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన జగన్ కు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. అజయ్, జగన్ ఇరువురు 10వ తరగతి వరకు చదివి గ్రామంలో వ్యవసాయ కూలీలుగా పని చేసుకుంటున్నారని సమాచారం. మృతి చెందిన అజయ్ కు తల్లిదండ్రులు యేసయ్య, వరలక్ష్మి, సోదరుడు వంశీ ఉన్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రమాదంలో మహిళ మృతి

- నలుగురికి గాయాలు


**కనేకల్లు సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**



హాస్పిటల్ పాలైన మహిళ

కనేకల్లు మండల పరిధిలోని గరుడ చేడు మీండ్లపల్లి మధ్యలో వేరుశెనగ కాయల మిషన్ బోల్తా కొట్టడంతో గౌరమ్మ అనే ఆమె అక్కడికక్కడే మృతి చెందిందని నలుగురు గాయాలపాలయ్యారని ఎస్ఐ నాగమధు తెలిపారు. వెంటనే వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రభుత్వాసుపత్రి నందు డాక్టర్ షరీఫ్ చంద్రశేఖర్ వారిని పరీక్షించి ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి రేఫర్ చేశారు. ఇద్దరినీ కనేకల్ హాస్పిటల్ లోనే అడ్మిట్ చేయించుకుని ట్రీట్మెంట్ ఇచ్చారు,వివరాల్లోకి వెళితే కూలి నిమిత్తం వేరుశనగ కాయలు మిషన్ కూలికి వచ్చేవారిని ఐదు మంది ప్రతిరోజూ వేరుశనగకాయల మిషన్ వెనకాల కూర్చొని కూలిని పనులకు వెళ్లేవారు. గరుడచేడు దారిలో వంక దగ్గర మిషన్ అదుపుతప్పి కిందికి పడడంతో ఈ సంఘటన జరిగిందని ఎస్ఐ నాగమధుతెలిపారు.

## బదిలీ అయిన ఎస్పీ రత్నా ను సత్కరించిన మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



ఎస్పీ రత్నకు సత్యసాయి చిత్రపటాన్ని అందిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తి(కల్చరల్), సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

సత్య సాయి పుట్టపర్తి జిల్లా ఎస్పీగా వి.రత్న ఎంతో అద్భుతంగా విధులను నిర్వర్తించారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొనియాడారు. సత్య సాయి పుట్టపర్తి జిల్లా ఎస్పీగా పనిచేసిన రత్న బదిలీపై వెళ్తున్న సందర్భంగా సోమవారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఆమెను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి సత్యసాయి బాబా మెమెంటో ను బహకరించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ , సత్య సాయి పుట్టపర్తి జిల్లా ఎస్పీగా శ్రీమతి రత్న పని చేసిన ఈ 15 మాసాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో రాజీలేకుండా విధులు నిర్వహించారని కొనియాడారు. అదే విధంగా గత నెలలో కొత్తచెరువు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ పర్యటన సందర్భంగా ఏలాంటి సంఘటనలు జరగకుండా చూసుకున్నారనీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ఎక్కడ బాధ్యతలు అప్పగించినా నిస్వార్థంగా ,ఎంతో నిజాయితీగా తమ బాధ్యతలు నిర్వహిస్తారనే విశ్వాసం ఉందన్నారు. మాజీమంత్రితోపాటు పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి నాయకులు పుట్టపర్తి పట్టణ టిడిపి కన్వీనర్ బోయ రామాంజనేయులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రత్నప చౌదరి, ఓబులేసు, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు కొత్తచెరువు టిడిపి కన్వీనర్ రామకృష్ణ బుక్కపట్నం టిడిపి కన్వీనర్ మల్ రెడ్డి, గంగాధర్ , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నంజప్ప, టిడిపి మాజీ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## గర్భిణీలకు అన్నదానం చేయడం మా అదృష్టం



గర్భిణీలకు అన్నదానం చేస్తున్న దృశ్యం

**సోమందేపల్లి సెప్టెంబర్ 14 ప్రభాత వార్త**

సృష్టికి మూలమైన అమ్మను మించిన దైవం లేదని, ఎన్ని సేవలు చేసిన అమ్మ రుణం తీర్చుకోలేము అన్నారు మేస్త్రి అక్రమ్ బాషా, స్థానిక మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు ఓంకార్, ఆయేషా సమక్షంలో వివిధ గ్రామాల నుంచి గర్భిణీ స్త్రీలు పరీక్షల కోసం ప్రభుత్వ వైద్యశాలకు వస్తున్నారు, ఈ క్రమంలో ముస్లిం సోదరులు గర్భిణీ స్త్రీలకు అన్నదానం చేస్తున్నారు. ఇందులో భాగంగా జామియా మసీదు ముత్తువల్లి ఎల్ఐసి మహమ్మద్, కార్యదర్శి మేస్త్రి అక్రమ్ భాష ఆధ్వర్యంలో గత ఏడు నెలల నుండి అన్నదానం చేస్తున్నారు మేస్త్రి అక్రమ్ బాషా మాట్లాడుతూ మానవుడి సృష్టికి మూలం అమ్మ, ప్రపంచానికి మూలం అమ్మ, మనం ఇన్ని తప్పొప్పులు చేసిన భరించేది అమ్మే, ఇలాంటి మాతృమూర్తికి మనం ఎన్ని సేవలు చేసిన తక్కువేనని, అమ్మకు ఎన్ని పూజలు చేసిన తక్కువే అన్నారు, ప్రతి ఒక్కరూ అమ్మ నాన్నకు గౌరవం ఇవ్వాలని, అమ్మకోసం ఏదైనా సరే చేయాలని తెలిపారు, భవిష్యత్తులో కాబోయే అమ్మలకు ముస్లిం మైనార్టీ ల తరఫున మరిన్ని సేవలు అందిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ రవీంద్ర, ఆన్సర్ భాష,ఈద్గా కమిటీ అధ్యక్షుడు, షాషా వలి, వెల్డింగ్ షాప్ సెక్ష, కొట్టాలు మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారవేత్త మృతి

**హిందూపురం టౌన్ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**



హరినాథ్ రెడ్డి ఫైల్ ఫోటో

హిందూపురం పట్టణంలో ప్రముఖ మెట్రో షూ మార్ట్ అధినేత హరినాథ్ రెడ్డి అనారోగ్యంతో బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ ఆదివారం రాత్రి బెంగళూరులో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. అన్నమయ్య జిల్లా పీలేరు మండలం చెరుకు వారిపల్లికి చెందిన హరినాథ్ రెడ్డి వైఎస్ఆర్‌సిపి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఉండేవాడు. హరినాథ్ రెడ్డి 30 ఏళ్ల క్రితం హిందూపురం పట్టణానికి ఉపాధి కోసం వచ్చి. ఓ ప్రైవేట్ కంపెనీలో సేల్స్ మెన్ గా చేరాడు. ఆ రంగంలో అంచలంచలుగా ఎదిగి హిందూపురం పట్టణంలో ఒక ప్రముఖ షూ మార్ట్ ను ప్రారంభించాడు హరినాథ్ రెడ్డి. విద్యా ,వ్యాపార, రాజకీయ, మీడియా ఇలా అన్ని రంగాల వర్గాలతో మంచి పేరు సంపాదించుకున్నాడు. హిందూపురం పట్టణంలోనే ఒక పెద్ద షూ మార్ట్ గా తీర్చిదిద్దాడు. అన్ని వర్గాల ప్రజలతో మంచి పరిచయాలు ఏర్పాటుకు చేసుకున్న హరినాథ్ రెడ్డి అకాల మరణం పట్ల హిందూపురం ప్రజలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ఎఫ్‌సిఆర్ఎ రెన్యువల్ చేసి ఆర్డీటిని కాపాడండి




ఫాదర్ విగ్రహంతో నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

**గుమ్మఘట్ట సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**

సేవ్ ఆర్డిటి కార్యక్రమంలో భాగంగా చలో అనంతపూర్ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని చలో అనంతపూర్ మహాధర్న కార్యక్రమానికి కలెక్టరేట్ ఎదుట ప్రజా సంఘాలు ప్రజలు పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొని నిరసనలు వెల్లువెత్తడానికి సోమవారం మండల పరిధిలోని అయా గ్రామాలలోని మరియు బి టీ ప్రాజెక్ట్ గ్రామం నుండీ పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు ఆర్డీటి పేదలకు ఎంతో గాను సహకారం అందిస్తూ ఇళ్ళు రుణాలు విద్య వైద్యం అగ్రికల్చర్ రైతులు అనాథ పిల్లల దివ్యాంగులు మహిళా సంఘాలు వివిధ ముఖ్యమైనటు వంటి కార్యక్రమాలు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు ఎంతో గాను ప్రోత్సాహం అందిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ చేయకపోవడంతో పేదలు ఇబ్బంది పడాల్సి వస్తోంది ఖచ్చితంగా రెన్యువల్ చేసి ఆర్డీటి ని కాపాడాలని కలెక్టరేట్ ఎదుట ప్రజా సంఘాలు సైతం పెద్ద ఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బి.టి.పి గోవిందు పెద్ద సవరప్ప చిన్న సవరప్ప ప్రభాకర జి రామాంజనేయులు పొలయ్య మారెన్న కే విజయ్ కజ్జి రామాంజ నేయులు జె సురేష్ వసంత కోనాపురం సురేష్ రాందాస్ బ్రహ్మసముద్రం మండల అధ్యక్షులు నాగరాజు సిడి సి మెంబర్లు తదితరులు బీటీ ప్రాజెక్టు గ్రామస్తులు పాల్గొన్నారు

## తాగునీటి పరిష్కారానికి చర్యలు తీసుకున్న ఎంఎల్ఎ



మహిళలతో మాట్లాడుతున్న ఎంపిడిఓ

**గుడిబండ సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కేజీఎన్ పాళ్యం గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను గ్రామ ప్రజలు, మహిళలు ఎంఎల్ఎ ఎంఎస్ రాజు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని అంతవరకు ట్యాంకర్లలో తాగునీటి సరఫరా చేయాలని ఎంపీడీవో కేశవరెడ్డి,పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ లకు సూచించారు. ఈ క్రమంలో ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి లు గ్రామంలోని మహిళలతో సంప్రదించి తాగునీటి ఎద్దడి ఎక్కెడెక్కడ నెలకొందో పరిశీలించారు. ఈ క్రమంలో కేజీఎన్ పాళ్యం గ్రామస్తులు తాగునీటి సమస్యకు సత్వర పరిష్కారం చూపించిన ఎంఎల్ఎ ఎంఎస్ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంఈఓలకు ఘన సన్మానం



సన్మానం చేస్తున్న దృశ్యం

**అగళి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**

అగళి మండలంలోని పి.బ్యాడిగెర ఉన్నత పాఠశాలలో ఎంఈఓ-1 కృష్ణమూర్తి రాజుకు, ఎంఇఓ-2 చంద్రశేఖర్‌నాయుడు, మోడల్ ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం మంజునాథ్, పి.బ్యాడిగెర స్కూల్ ఉపాధ్యాయుల బృందం శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించడంతోపాటు జ్ఞాపికలను అందజేశారు. కొత్తగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ కృష్ణమూర్తిరాజుకు ఎంఈఓ-2 చంద్రశేఖర్‌నాయుడు, అవార్డు పొందినందుకు మంజునాథ్ బెస్ట్ టీచర్ అవార్డు పొందినందుకు ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

